# నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఓపెన్ స్కూలింగ్

## ట్యూటర్ మార్క్డ్ అస్సైన్మెంట్

### తెలుగు (205)

మార్కులు : 20

సూచనలు: 1. మీకివ్వబడిన SLM నుండి TMA 20 మార్కులకు ఇవ్వబడినది. ఈ అస్సైన్మెంట్ లోని ప్రశ్నలు మీ నైపుణ్యం మరియు వినియోగ నిపుణతపై ఆధారపడి యున్నవి.

2 . ఇవ్వబడిన సూచనలను అనుసరించి TMA ను పూర్తి చేయాలి.

**I . లఘు ప్రశ్నలు**

- ఈ విభాగంలో 1, 2 & 3 (మూడు) ప్రశ్నలు ఇవ్వబడుతాయి
- ప్రతి ప్రశ్నకు 2 రెండు ప్రశ్నలు ఇవ్వబడినవి. వాటి నుండి ఒక్కటి ఎంపిక చేసుకొని 6 ప్రశ్నలనుండి మొత్తం 3 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
- ప్రశ్నకు 2 మార్కులు. మొత్తం 6 మార్కులు.

1. "శతకాలకు తెలుగు సాహిత్యం లో ప్రత్యేక స్థానం ఉంది" అంటారు. వివరిస్తూ, మీకు తెలిసిన ప్రాచీన లేక ఆధునిక శతక కవుల పది మంది పేర్లను, వారు రాసిన షశతక గ్రంధాల పేర్లను తెలియ చేయండి. వాటిలో మీకు నచ్చిన రెండు శతక పద్యాల భావాన్ని మీ మాటల్లో రాయండి.

(1.0 శుభాషితాలు)

(లేక )

"నేనురా తెలంగాణ నిగళాలు తెగగొట్టి
ఆకాశమంత యెత్తార్చినాను,
నేను రాక్షసి ని గుండె నీరుగా, పద్యాలు
పాడి మానవుని కాపాడినాను" - ఈ గీతాన్ని రాసిన కృష్ణమాచార్యులు చేసిన ప్రయత్నం ఏమిటి. అట్టి భావాన్ని మీ మాటల్లో రాయండి.

(8.0 మహాంధ్రోదయం)

2. "శాస్త్రదృష్టి కలవాడు చొప్ప కోసం తాటిచెట్టు ఎక్కడు. సత్యాలు కాదగిన విశ్వాసాల సత్యాన్ని అన్వేషిస్తాడు" ఉదాహరణతో వివరించండి. (6.0 శాస్త్రదృష్టి)

(లేక)

సురవరం ప్రతాప రెడ్డి గారు రాసిన విజయనగర సామ్రాజ్యం వ్యాసం రాజుల చరిత్రతో పాటు, ప్రజల చరిత్రకు ప్రాధాన్యత ఇచ్చింది. – తెలపండి (17.0 విజయనగర సామ్రాజ్యం)

3. 'ఎందుకు పారేస్తాను నాన్నా' - కథాంశంలోని రచయిత మనో భావ చిత్రణను, కథాశైలిని సూక్ష్మంగా తెలపండి. (7.0 ఏందుకు పారేస్తాను నాన్నా)

(లేక)

'ఎన్నికల భాగోతం' ఏకాంకిక ద్వారా మీరేం గ్రహించారో తెలపండి. (23.0 ఎన్నికల భాగోతం)

## II . దీర్ఘ ప్రశ్నలు

- ఈభాగంలో 4, 5 – రెండు దీర్ఘ ప్రశ్నలు ఇవ్వబడినాయి.
- ప్రతి ప్రశ్నకు రెండు ప్రశ్నలు ఇవ్వబడినాయి. వాటినుండి ఒక్కోటి ఎంపిక చేసుకొని మొత్తం రెండు ప్రశ్నలకు సమాధానం రాయాలి.
- ప్రశ్నకు 4 మార్కుల చొప్పున రెండు ప్రశ్నలకు 8 మార్కులు.
- అభ్యాసకులు 100 – 150 పదాలలో జవాబు రాయాలి.

4. 'సీతాస్వయంవరం' పద్యపాఠం ద్వారా ఇతిహాసాల వాటి వివాహ వ్యవస్థను, సీతాస్వయంవరం జరిగిన విధానాన్ని వివరించండి. స్వయంవరం ప్రకటనలోని ఆంతర్యమేమిటో మీ మాటల్లో రాయండి. (16.0 సీతా స్వయంవరం)

(లేక)

'దేశభక్తి' గేయాల్లో గురజాడ, రాయప్రోలు దేశ ప్రజలు ఎలా ఉండాలని ప్రకటించారో విశ్లేషించండి. మీకు తెలిసిన మరొక్క 'దేశభక్తి' గేయంలోని రెండు చరణాలను రాస్తూ, భావాన్ని తెలపండి. (30.0 దేశభక్తి)

5. 'తెలుగు భాషా గొప్పతనాన్ని తెలియచేస్తూ, అభివృద్ధి ప్రరచు కోవడానికి చేయవలసిన పనులను వివరిస్తూ, మీ స్నేహితునికి లేఖను రాయండి. (20.0 స్వభాషి)

(లేక)

క్రీడల వలన కలిగే ప్రయోజనాలను తెలియచేస్తూ, క్రీడలు అందలి రకాలను వివరిస్తూ, మీకిష్టమైన ఒక క్రీడ గురించి రాయండి. ఎందుకు ఇష్టమో తెలపండి. (20.0 క్రీడలు)

## III. పాజెక్టు పని

- ఇవ్వబడిన రెండు ప్రాజెక్టుల్లో ఒక్క దాన్ని ఎంపిక చేసుకొని పూర్తి చేయండి.
- ఈ ప్రాజెక్టుకు 6 మార్కులు. అభ్యాసకులు 500 పదాల్లో సమాధానం రాయాలి.

6. ఈ క్రింది అంశాలను  అధునాతనంగా వివరించండి.

సమాచార సాంకేతిక రంగం – పలు అంశాలు

కంప్యూటర్ - సెల్
- వాట్సాప్
- ట్విట్టర్
- ఫేస్ బుక్ మొదలగునవి.

(లేక)

మీ పాఠ్యపుస్తకం ద్వారా ఈ క్రింది అంశాలను నిర్వచిస్తూ ఉదాహరణలివ్వండి.

పదాలు – పదబంధాలు, నిఘంటువు – నిఘంటు క్రమం

సంధులు – రకాలు. సమాసాలు – రకాలు

జాతీయాలు; వ్యతిరేకార్ధ బోధక ప్రదాలు

భాషా నేర్చుకోవడంలో పై అంశాలు ఎలా సహకరిస్తాయి. వాటి ప్రాధాన్యత ఏమిటో వివరించండి.